నమస్తే ఆంధ్ర.కాం
సకల వార్తల విందు
namastheandhra.com ...news all the way

# నార్త్ అమెరికా తెలుగు సొసైటీ ఆవిర్భావం

చికాగో ఇలినాయిస్‌లో సేవా స్ఫూర్తితో ఒక జాతీయస్థాయి నూతన తెలుగు సంస్థ... నార్త్ అమెరికా తెలుగు సొసైటీ (నాట్స్) ఫిబ్రవరి 28వ తేదీనాడు ఆవిర్భవించింది. ఉత్తర అమెరికాలో దైనందిన జీవినగమనంలో అవస్థల పాలవుతున్న తెలుగువారి కష్టాల కట్టడికి పనిచేయడమే ప్రధాన లక్ష్యంగా ఈ సంస్థ ఆవిర్భవించింది. ఈ సంస్థ వ్యవస్థాపకులు అయినా డాక్టర్ రణకుమార్ నాదెళ్ల సంస్థ పేరును ప్రకటించిన వెంటనే లక్ష్యాల గురించి మాట్లాడుతూ అమెరికాలో తెలుగువారి సమస్యలు రోజురోజుకూ మారిపోతున్నాయని అన్నారు. వీటిని గుర్తించి అవసరమున్న వారిని ఆదుకోవడం లక్ష్యంగా పేర్కొన్నారు. సాంఘిక, ఆర్థిక, విద్యాపరమైన మద్దతును ఉత్తర అమెరికాలోని తెలుగువారికి ప్రభావపూరితంగా అందించడానికి నాట్స్ ముందుకు వస్తుందని తెలిపారు. అమెరికాలో సేవాకార్యక్రమాలపై దృష్టి నిలిపే నాట్స్ ఈ దిశగా ఆసక్తి ఉన్న సేవాభావం గల వారినందరినీ ప్రోత్సహిస్తుంది. ఎలాంటి రాజకీయ భావజాలానికి దగ్గరకాకుండా ఈ సంస్థ నడుస్తుందని ఆయన అన్నారు.

అమెరికా వ్యాప్తంగా తెలుగు కమ్యూనిటీ లీడర్స్ అయిన అనేకమంది ప్రముఖులు నాట్స్ వ్యవస్థాపక సభ్యులుగా ఉండేందుకు ముందుకు వస్తున్నారు. ప్రస్తుతానికి కాలిఫోర్నియా నుంచి రవీంద్ర ఆలపాటి, రవి కోనేరు, వీరయ్య చుందు, రామక్రిష్ణ లక్కంసాని, నాగభూషణం పోట్ల, న్యూయార్క్‌నుంచి మధు కొర్రపాటి, టెక్సాస్ నుంచి మల్లికార్జునరావు చలసాని, జార్జియా నుంచి శ్రీనివాస్ లావు, నాగేంద్ర శ్రీనివాస్ కొడాలి, మురళి సజ్జా, మిచిగాన్ నుంచి శ్రీనివాసరావు కొడాలి, శ్రీనివాస్ కోనేరు, విష్ణు వీరపనేని, ధ్రువ చౌదరి నాగండ్ల, శేషు బాబు, కొలరాడో నుంచి శ్రీధర్ తాలంకి ఇందులో ఉన్నారు.

నాట్స్ తమ తొలి జాతీయ కార్యక్రమంగా.. అమెరికా తెలుగు సంబరాలు కార్యక్రమాన్ని 2009 జులై 2నుంచి 4వ తేదీ వరకు ఫ్లోరిడాలోని ఓర్లాండోలో నిర్వహించేందుకు నిర్ణయించింది. ఓర్లాండోలోని ఆరంజ్ కౌంటీ కన్వెన్షన్ సెంటర్‌లో ఈ వేడుకలు జరుగుతాయి.

ఈ అమెరికా తెలుగు సంబరాలు వేడుక కోసం నిధులు సేకరించేందుకు చికాగోలో ఒక ప్రత్యేక సమావేశాన్ని కూడా నిర్వహించారు. చికాగో, ఇలినాయిస్ ప్రాంతాలకు చెందిన దాతలు మాత్రమే కాకుండా దేశం నలుమూలలనుంచి వచ్చిన ప్రముఖులు ఎంతోమంది ముందుకు వచ్చి విరాళాలు అందజేశారు. వీరిలో రవి ఆచంట, ప్రవీణ్ మోటూరు, శివ చౌదరి చెన్నుపాటి, ఫణి రామినేని, వేణు కోడూరు, విజయ్ వెనిగల్ల, క్రిష్ణ అడుసుమిల్లి, విజయ్ గన్నే, శ్రీనివాస్ చుండు, ప్రసాద్ తాళ్లూరు, మహేష్ కాకరాల ఉన్నారు. ఈ సమావేశంలో 2,53,008 డాలర్ల నిధులు సేకరించారు. తెలుగుకమ్యూనిటీ కోసం జరుగుతున్న కృషిలో ఇది తొలి అద్భుత విజయం అని నిర్వాహకులు

నాట్స్ తమ తొలి జాతీయ కార్యక్రమంగా.. అమెరికా తెలుగు సంబరాలు కార్యక్రమాన్ని 2009 జులై 2నుంచి 4వ తేదీ వరకు ఫ్లోరిడాలోని ఓర్లాండోలో నిర్వహించేందుకు నిర్ణయించింది. ఓర్లాండోలోని ఆరంజ్ కౌంటీ కన్వెన్షన్ సెంటర్‌లో ఈ వేడుకలు జరుగుతాయి.

ఈ అమెరికా తెలుగు సంబరాలు వేడుక కోసం నిధులు సేకరించేందుకు చికాగోలో ఒక ప్రత్యేక సమావేశాన్ని కూడా నిర్వహించారు. చికాగో, ఇలినాయిస్ ప్రాంతాలకు చెందిన దాతలు మాత్రమే కాకుండా దేశం నలుమూలలనుంచి వచ్చిన ప్రముఖులు ఎంతోమంది ముందుకు వచ్చి విరాళాలు అందజేశారు. వీరిలో రవి ఆచంట, ప్రవీణ్ మోటూరు, శివ చౌదరి చెన్నుపాటి, ఫణి రామినేని, వేణు కోడూరు, విజయ్ వెనిగల్ల, క్రిష్ణ అడుసుమిల్లి, విజయ్ గన్నే, శ్రీనివాస్ చుండు, ప్రసాద్ తాళ్లూరు, మహేష్ కాకరాల ఉన్నారు. ఈ సమావేశంలో 2,53,008 డాలర్ల నిధులు సేకరించారు. తెలుగుకమ్యూనిటీ కోసం జరుగుతున్న కృషిలో ఇది తొలి అద్భుత విజయం అని నిర్వాహకులు

పేర్కొన్నారు. కొత్త సంస్థ కోసం ఇది తెలుగు జాతి నుంచి అపూర్వమైన సహకారం అని అభివర్ణించారు.

అమెరికాలోని తెలుగువారిని అందరినీ ఒక చోటకు చేరుస్తూ నిర్వహించబోయే ఈ తెలుగు సంబరాలు ఎంతో వైభవంగా జరుగుతాయని అంటున్నారు. సాంస్కృతిక ఔన్నత్యం, తెలుగు భాషా పరిరక్షణ లక్ష్యాలుగానూ ఈ వేడుకలు జరగుతాయి. సుప్రసిద్ధులైన తెలుగు కవులు, తెలుగు సినిమా ప్రముఖులు ఎందరో ఈ కార్యక్రమాలకు హాజరవుతారు.

'సంబరాలు' అనే పదాన్ని ఈ వేడుకల కోసం ఎంపిక చేయడంలోనే ఇవి ఎంతో ఆనందదాయకమైన సరదా వాతావరణంలో జరుగుతాయనే సంకేతాన్ని ఎన్నారై తెలుగుజాతికి పంపడానికి సాధ్యం అవుతుందని వారు పేర్కొన్నారు. ఈ వేడుకల్లో సంగీత కార్యక్రమాలు, జానపద గీతాలు, గజల్స్, మిమిక్రీ, నృత్యప్రదర్శనలు లాంటి అనేకం ఉంటాయి. ఉత్తర అమెరికాలోని అనేక మందిఔత్సాహిక కళాకారులు కూడా ఈ వేడుకల్లో ప్రదర్శనలు ఇస్తారు.

అమెరికాలోని తెలుగువారందరూ ఈ సంబరాల్లో పాల్గొని విజయవంతం చేయాలని నాట్స్ ఆహ్వానిస్తోంది. కుటుంబ సమేతంగా వెకేషన్‌ను గడపడానికి అద్భుతమైన ప్రదేశమైన ఫ్లోరిడాలోని ఓర్లాండోలో ఈ సంబరాలు అందరినీ అలరిస్తాయని విశ్వసిస్తున్నట్లు వారు పేర్కొన్నారు.

భారతీయ ఆభరణాల ప్రదర్శన, చీరలు, భారతీయ వస్త్రాలు, హస్తకళలు, సీడీ/డీవీడీలు, పుస్తకాలు ఇతర భారతీయ వస్తువులకు సంబంధించిన స్టాల్స్‌ను కూడా ఇందులో ఏర్పాటు చేస్తారు.